రాగం :                    తాళం :                    గానం :
రచన : దేవులపల్లి కృష్ణశాస్త్రి                    సంగీతం : కె. రామాచారి

# 83. నిదుర

ప ॥ నిదుర పోవే తల్లి నిదురపో నవతల్లి
నిదురపో జాబిల్లి నిదురపోవమ్మా! ॥ నిదుర ॥

చ ॥ 1 కోటి కన్నులు మూసి కునికె నాకాశమ్ము
ఆట పాటలలోన అలసె లోకమ్ము! ॥ నిదుర ॥

చ ॥ 2 ఏటి తరగల నడిగి తోట పూవుల నడిగి
కలలు తెచ్చానమ్మ కను మూయవమ్మా! ॥ నిదుర ॥

చ ॥ 3 నీ కనుల రేకుల నీడలే పొంచేను
నా కన్న తన అమ్మ ఒడని సవళించేను! ॥ నిదుర ॥